# DR. BRR GOVERNMENT DEGREE COLLEGE,

# JADCHERLA, MAHABUBNAGAR DIST.

## DEPARTMENT OF ECONOMICS

***Student Study Project***

# IMPACT OF GST ON CONSUMERS IN JADCHERLA TOWN

**Submitted by**

| | | |
|---|---|---|
| T ARJUN | BA HEP T/M II Year | 20033006129585 |
| T SHIVA KUMAR | BA HEP T/M II Year | 20033006129587 |
| VADDEMAN SRIKANTH | BA HEP T/M II Year | 20033006129588 |
| V KASHAPPA | BA HEP T/M II Year | 20033006129589 |
| VORSU PUSHPALATHA | BA HEP T/M II Year | 20033006129590 |

Supervisor

R.Nagaraju,

Department of Economics

# DR. BRR GOVERNMENT DEGREE COLLEGE

JADCHARLA, MAHABUBNAGAR DIST,

TELANGANA

## CERTIFICATE

This is to certify that the present work titled " Impact of GST on Consumers in Jadcherla Town" is the bonafide work of T.Arjun, T.Shiva kumar, Vaddeman Srikanth, V.Kashappa, Vorsu Pushpalatha, under the supervision of R.Nagaraju, Lecturer in Economics, Dr. BRR Government Degree College, Jadcherla. No part of this work has been submitted to any other University for the award of any Degree.

Date: 17-5-22

**R. Nagaraju**
**Lecturer in Economics**

**Principal**
**Dr. BRR Govt. Degree College**
**Jadcherla**

PRINCIPAL
Dr BRR Govt. College
Jadcherla-509 30

2

.

# DECLARATION

We hereby declare that the investigation results incorporated in the present project titled "Impact of GST on Consumers in Jadcherla Town" were originally carried out by us under the supervision of R.Nagaraju, Lecturer in Economics, Dr. BRR Government College Jadcharla. No part of this work has been submitted to any other university for the award of Degree.

| S.No | NAME OF THE STUDENT | Class | HALL TICKET NO | SIGNATURE |
|---|---|---|---|---|
| 1 | T ARJUN | BA HEP T/M II Year | 20033006129585 | T. Arjun |
| 2 | T SHIVA KUMAR | BA HEP T/M II Year | 20033006129587 | T. Shivakumar |
| 3 | VADDEMAN SRIKANTH | BA HEP T/M II Year | 20033006129588 | Srikanth |
| 4 | V KASHAPPA | BA HEP T/M II Year | 20033006129589 | v kashappa |
| 5 | VORSU PUSHPALATHA | BA HEP T/M II Year | 20033006129590 | V. Pushpalatha |

Date: 17-5-22

# వినియోగదారులపై G.S.T. ప్రభావాలు

# (జడ్చర్ల పట్టణము)

## పరిచయం (INTRODUCTION)

ప్రభుత్వానికి వచ్చే అత్యధిక ఆదాయ మార్గాలలో "పన్నులు" ముఖ్యమైనవి.ఇవి ప్రత్యక్ష, పరోక్ష పన్నులుగా విభజించబడి ఉంటాయి. పరోక్ష పన్నులలో ముఖ్యమైనది. అమ్మకపు పన్ను. దీనిలోని లోపాలను సరిదిద్దుటకు 2006 లో VAT ను దేశవాప్తంగా తీసుకొని వచ్చారు. ఆ తరువాత దీనిలో భాగంగా 2017 జులై 1 నుంచి GST(వస్తువులు, సేవా పన్ను ) తీసుకొనివచ్చారు. దీనిలోని ముఖ్య అంశం "ఒకే దేశం ఒకే పన్ను". ఈ పన్నును రూపొందించడం వలన వివిధ వర్గాలపై వివిధ రకాల ప్రభావం కలిగి ఉంటుంది.

## GST చరిత్ర (HISTORY OF GST)

ఈ రకమైన పన్ను మొదట 1954లో ఫ్రాన్స్ దేశములో టర్నోవర్ పన్నులకు బదులుగా VATను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1969లో ఐరోపాలో ప్రవేశ పెట్టారు. 1978లో ఎల్. కె. ఝూ కమిటి సిఫారసులకు అనుగుణంగా 2006 ఏప్రిల్ 1 నుండి వాట్ దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. దీనిలోని లోపాలను సరిదిద్ది సేవారంగమును కూడా ఈ పన్నులో కలపడం జరిగింది. 2017 జులై నుండి దేశ వ్యాప్తంగా "వస్తువులు సేవా పన్ను" (GST)ని రూపొందించడము జరిగింది.

## లెక్కించే విధానము (MEASURING)

వ్యాట్ అమలు చేసే విధానాన్ని ఒక ఉదాహరణ ద్వారా పరిశీలించవచ్చు. పది కిలోల గోధుమలను 100 రూలకు విక్రయించే వ్యక్తి 10 % (రూ. 10) పన్ను చెల్లిస్తాడు. దీనిని రూ 150 విలువైన పిండిగా మార్చిన మిల్లర్ దీనిపై 10 % అంటే రూ 15 ల పన్ను చెల్లించాలి. గోధుమలు కొనుగోలు చేసినపుడు చెల్లించిన రూ 10 ని దాని నుంచి మినహాయిస్తే రూ 5 చెల్లిస్తే చాలు. ఇక రూ. 150 విలువైన పిండిన బేకరి యాజమాని రూ 250 విలువైన రొట్టేలుగా మార్చారు. కాబట్టి దీనిపై 10 % (రూ 25) చెల్లించాలి. రెండు స్థాయిలలో చెల్లించిన 10 + 5-15 పన్ను మినహాయించి రూ. 10 కడితే సరిపోతుంది. అంటే మూడు దశలలో పన్ను పడిన నికరంగా చెల్లించినది రూ 25 మాత్రమే. దీనిసే input క్రెడిట్ అంటారు.

## GST పన్నుల స్వభావం

దేశానికి స్వాతంత్ర్యానంతరం అతిపెద్ద పన్ను సంస్కరణగా పేర్కొంటున్న GST(గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్) 2017 జులై 1 నుండి అమలులోకి వచ్చింది. ఈ రోజున దేశం ఒకే పన్నుల వ్యవస్థ లక్ష్యంగా దేశమంతట కేంద్ర, రాష్ట్రాలు విధించే విధంగా వివిధ పరోక్ష పన్నుల స్థానంలో వస్తు సేవల పన్ను అమలు అవుతుంది. దేశంలోని వస్తు సేవలన్నిఈ నాలుగు పన్ను శ్లాబ్ లోకి వస్తాయి. 5, 12, 18 శాతం పన్ను శ్లాబ్ తో పాటు 28 శాతం లగ్జరీ శ్లాబ్ ను నిర్ణయించారు. విద్య, ఆరోగ్య సేవలకు GSTనుంచి పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ప్రస్తుతానికి బయోడీజిల్ మినహా మిగతా అన్ని వస్తు సేవలపై GSTరేటు నిర్ధారణ అయినట్టుగానే భావించవచ్చు. GSTవిధానం రాష్ట్రాల పన్ను విధింపు అధికారాలను పరిమితం చేసింది. తప్పితే పూర్తిగా రద్దు చేయలేదు గనుక కొత్త పన్నులేవైనా విధించుకునే అధికారం రాష్ట్రాలకు ఉంటుంది. దేశవ్యాప్తంగా GST శ్లాబు నిర్ధారించవలసిన వస్తుసేవల సంఖ్య మొత్తం 1211 వరకు ఉంది. తాజాగా నిర్ణయించిన GSTరేటు ప్రకారం ఈ వస్తుసేవల్లో కొన్ని ప్రస్తుతం అమలు జరుగుతున్న పన్ను శ్లాబ్ కన్నా దిగువ శ్లాబ్ లోకి వస్తాయి గనుక వినియోగదారుల స్థాయిలో వాటిపై పన్ను భారం తగ్గుతుంది. కొన్ని పై శ్లాబ్ లోకి వెళ్తాయి గనుక వాటిపై పన్ను భారం పెరుగుతుంది. ప్రజలు అధికంగా వినియోగించే పలు నిత్యావసర వస్తువులను పన్ను మినహాయింపు లేదా తక్కువ పన్ను శ్లాలో పెట్టడం వల్ల వాటిపై పన్ను భారం తగ్గుతుంది. దేశంలో అమలులో ఉన్న 16 రకాల పన్నులు (7 కేంద్ర పన్నులు, 9 రాష్ట్ర స్థాయి పన్నులు) GSTలో విలీనం విలీనం అయ్యాయి. దీనితో ఒక జాతి ఒక పన్ను సూత్రం అమలులోకి వచ్చింది.

**GSTవెలుపలి వస్తువులు:** ఆల్కహాల్, పెట్రోలియం, క్రూడ్, మోటార్ స్పిరిట్ (పెట్రోల్), హైస్పీడ్ డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనాలను ప్రస్తుతం GSTనుంచి దూరంగా ఉంచారు. అయితే ఇది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే. వీటిని ఎప్పటి నుంచి జి.ఎస్.టి.పరిధిలోకి తీసుకురావాలన్నది GST కౌన్సిల్ నిర్ణయిస్తుంది. అంతవరకు ఇతర వస్తువులపై GSTఅమలులోకి వచ్చిన తర్వాత కూడా ఈ ఉత్పత్తులపై ప్రస్తుత VAT, సెంట్రల్ ఎక్సైజు వసూలు విధానం కొనసాగిస్తారు. అలాగే సెక్యూరిటీల అమ్మకాలు, కొనుగోళ్ళకు కూడా GST వర్తించదు. అవి యథాతథంగా సెక్యూరిటీ లావాదేవీల పన్ను పరిధిలో ఉంటాయి.

## వివిధ రకాల వస్తుసేవలు - పన్ను శ్లాబు

**పన్ను మినహాయింపు పొందిన వస్తువులు:** తాజా మాంసం, తాజా చికెన్, గుడ్లు, పాలు, పెరుగు, మజ్జిగ, సహజసిద్ధమైన తేనే, కూరగాయలు, శనగపిండి వంటి వివిధ రకాల పిండ్లు, బ్రెడ్, ప్రసాదాలు, ఉప్పులు, బిందీలు, సింధూరం, స్టాంట్లు, జ్యుడిషియల్ పేపర్లు, ముద్రించిన పుస్తకాలు, వార్తాపత్రికలు, గాజులు, చేనేత ఉత్పత్తులు, బెల్లం, ఆరోగ్య సేవలు. **మినహాయింపు పొందిన సేవలు:** రోజుకి వెయ్యి రూపాయల లోపు చార్జి చేసే హోటళ్ళు, లాడ్జీలు, వృద్ధాప్య సర్వీసులు.

**5 శాతం శ్లాబ్ లోని వస్తువులు**: ఫిష్, క్రీమ్ లు, పాల పొడి, బ్రాండెడ్ పనీర్, ఘనీభవించిన కూరగాయలు, కాఫీ, టీ, స్పైసెస్, పిజ్జా బ్రెడ్లు, సగ్గుబియ్యం, కిరోసిన్, బొగ్గు, ఔషధాలు,స్టెంట్లు, లైఫ్ బోట్లు, చక్కర, పన్నీరు, తివాచీలు. టాక్సీ సేవలు, వంట గ్యాస్.

***సేవలు:*** రవాణా సర్వీసులు (రైల్వే విమానయానం), చిన్న రెస్టారెంట్లు, 500 రూపాయల ధరలోపు పాదరక్షలు, 1000 రూపాయల ధర లోపు దుస్తులు, రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్ తో విక్రయించే పప్పులు

**12 శాతం శ్లాలోని వస్తువులు:** ఘనీభవింపచేసిన మాంసం ఉత్పత్తులు, బటర్, చీజ్, నెయ్యి, ప్యాకేజ్ డ్రైఫ్రూట్స్, సార్లు, ఫ్రూట్ జ్యూస్లు, భుటియా, నమ్ కీస్, ఆయుర్వేద ఔషధాలు, పళ్ళపొడి, అగరువత్తులు, కలరింగ్ బుకు, పిక్చర్ బుకు, గొడుగులు, కుట్టు మిషన్లు, సెల్ ఫోన్లు, 1000 రూపాయల పైబడిన ధర గల దుస్తులు.

**సేవలు:** నాన్ ఎసి హోటళ్ళు, బిజినెస్ క్లాస్ ఎయిర్ టికెట్లు, ఎరువులు, వర్క్ కాంట్రాక్టులు. పాల డబ్బాలు ఆట వస్తువులు కాంటాక్ట్ లెన్స్ లు

**18 శాతం శ్లాబ్ లోకి వచ్చే వస్తువులు:** రిఫైన్డ్ సుగంధ చక్కెర, పాస్తా, కార్న్ ఫేర్లు, పేస్టీలు, కేకు, ప్రిజర్వ్ చేసిన కూరగాయలు, జామ్ లు, సాస్లు, సూట్లు, ఐస్ క్రీమ్ లు, ఇన్స్టాంట్ ఫుడ్ మిక్స్లు, మినరల్ వాటర్, టిష్యూలు, ఎన్వలప్లు, టాంపాన్లు, నోట్ బుకు, ఉక్కు ఉత్పత్తులు, ప్రింటెడ్ సర్క్యూట్లు, కెమెరాలు, స్పీకర్లు, మానిటర్లు, 500 రూపాయల ధర పైబడిన పాదరక్షలు, తునికాకు.

**సేవలు:** లిక్కర్ సరఫరా చేసే ఎసి హోటళ్ళు, టెలికాం సర్వీసులు, ఐటి సర్వీసులు, బ్రాండెట్ దుస్తులు, ఆర్థిక సర్వీసులు, హెల్మెట్లు.

**28 శాతం శ్లాబ్ లోకి వచ్చే వస్తువులు:** బీడీలు, చూయింగ్ గమ్ లు, మొలాసిస్, కోకోలేని చాక్లెట్లు, చాక్లెట్ కోటింగ్ ల వాఫిల్స్, వేఫర్లు, పాన్ మసాలా, పెయింట్లు, డియోడరెంట్లు, గ్యాస్ నింపిన నీరు లేదా సోడా, షేవింగ్ క్రీమ్ లు, ఆఫ్టర్ షేవ్ వస్తువులు, షాంపూలు, హెయిర్ డైలు, సన్ స్క్రీన్లు, వాల్ పేపర్లు, సిరామిక్ టైల్స్, వాటర్ హీటర్లు, డిష్ వాషర్లు, వెయింగ్ మిషన్లు, వాషింగ్ మిషన్లు, ఎ.టి.ఎం.లు, వెండింగ్ మిషన్లు, వాక్యూమ్ క్లీనర్లు, హెయిర్ క్లిప్పర్లు, ఆటోమొబైల్స్, మోటారు సైకిళ్ళు, వ్యక్తిగత వినియోగ విమానాలు.

2016 సెప్టెంబర్ 8న 101 రాజ్యాంగ సవరణ అమలులోకి రావడం సెప్టెంబర్ 15న GSTకౌన్సిల్ నోటిఫికేషన్ వెలువడటంతో అమలు సన్నాహాలు ప్రారంభమయినాయి. ప్రపంచములో జి.ఎస్.టి.ని మొదటగా 1954 లో ఫ్రాన్స్ దేశం అమలు చేసింది. తర్వాత జర్మనీ, ఇటలీ, దక్షిణ కొరియా, జపాన్, కెనడా, ఆస్ట్రేలియా, బ్రెజిల్ మొదలైన దేశాలు అమలు చేశాయి. 1991లో రష్యా 1994లో చైనా దేశాలు జి.ఎస్.టి.ని. అమలు చేశాయి.

ప్రస్తుతం 140 దేశాలలో ఈ విధానం అమలవుతుంది. కెనడాలో అమలు చేస్తున్న ద్వంద GST విధానం ద్వారా మన దేశములో రూపకల్పన చేశారు.

## జి.ఎస్.టి.లో విలీనమయ్యే కేంద్రపన్నులు

1. కేంద్ర ఎక్సైజ్ సుంకం
2. ఎక్సైజ్ సుంకం (ఔషదాలు, సౌందర్య రసాయణాలు)

3. అదనపు ఎక్సైజ్ సుంకాలు
4. సర్వీస్ టాక్స్
5. వస్తు, సేవలపై కేంద్ర సర్‌చార్జ్, సెస్టు

## జి.ఎస్.టి.లో విలీనమయ్యే రాష్ట్ర పన్నులు

1. విలువ ఆధారిత పన్ను (VAT)
2. అమ్మకపు పన్ను
3. విలాస పన్ను
4. ప్రవేశ సుంకం
5. ప్రకటనలపై విధించే పన్ను
6. కొనుగోలు సుంకం
7. లాటరీలు, పందాలు, జూదాలపై విధించే పన్ను

## జి.ఎస్.టి.లో మూడు రకాలు ఉన్నాయి.

1. **Central GST:** కేంద్ర ఎక్సైజ్ సుంకం, ఎక్సైజ్ సుంకాలు, అదనపు ఎక్సైజ్ సుంకాలు, కస్టమ్ సుంకాలు దీనిలో విలీనమవుతాయి.
2. **State GST:** విలువ ఆధారిత పన్ను అమ్మకపు పన్ను, విలాస సుంకం, ప్రవేశ సుంకం, వినోదపు పన్ను, ప్రకటనలపై పన్నులు, లాటరీలు, జూదము పై విధించే పన్నులు దీనిలో విలీనమవుతాయి.
3. **Integrated GST :** ఏదైన ఉత్పత్తులు రెండు రాష్ట్రాల మధ్య జరిగిన పక్షంలో GSTపరిధిలోనికి వస్తాయి. ఇక్కడ కూడ ఒకే రకమైన పన్ను ఉంటుంది. పన్ను ఉత్పత్తి చేసిన రాష్ట్రానికి కాకుండా వినియోగం చేసిన రాష్ట్రానికి చెందుతుంది.

## GST ప్రయోజనాలు:

1. ఒక వస్తువు ఉత్పత్తి, విక్రయం రెండూ ఒకే రాష్ట్ర పరిధిలో జరిగినప్పుడు ఇన్‌పుట్ ఔట్ పుట్ టాక్స్ రెండు చెల్లించవలసి ఉంటుంది. జి.ఎస్.టి.లో మాత్రం ఒకే పన్ను ఉంటుంది.

2. వస్తు ఉత్పత్తి చేసే ముడి పదార్థాల కొనుగోలు సమయంలో ఇన్‌పుట్ టాక్స్ ఉంటుంది. కాబట్టి వస్తువులను విక్రయించేటప్పుడు ఆ పన్నును మినహాయిస్తారు.

3. వస్తువు ఉత్పత్తి అయ్యే ప్రదేశం నుండి వినియోగదారునికి చేరే వరకు అనేక దశలు ఉంటాయి. రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య అనేక రకాల పన్నులు ఉంటాయి. ఈ విధముగా కాకుండా జి.ఎస్.టి.లో దేశం మొత్తంలో ఒకే రకమైన పన్ను ఉంటుంది.

4. ఇది వరకు టాక్స్ రిటర్న్ దాఖలు చేసేటప్పుడు ఒక్కొక్క పన్నుకు ఒక్కొక్కటి దాఖలు చేయవలసి ఉండేది, ప్రస్తుతం ఒకే టాక్స్ రిటర్న్ దాఖలు చేస్తే సరిపోతుంది. దీని నిర్వహణ కోసం (జి.ఎస్.టి.ఎన్.) ను ఏర్పాటు చేశారు. దీనిని ఆన్ లైన్ నిర్వహించవలసి ఉంటుంది. ఎక్కడ పొరపాటు జరిగినా GSTఐడి నెంబర్లో సరిపోకపోయినా తెలిపోతుంది.

5. భారతదేశంలో పరోక్ష పన్నులు సంస్కరణల దిశగా GST ఒక కీలక ముందడుగు అవుతుంది. అనేక రకాల కేంద్ర రాష్ట్ర పన్నులను ఒకే గొడుగు కిందికి తెచ్చే, ముందస్తు పన్నుల వ్యవస్థ నే GSTగా చెప్పొచ్చు.

6. ఇదివరకు ఉన్న లోపాలను ఈ పన్నుల ద్వారా సరిచేయవచ్చు.

7. ఒక ఉమ్మడి జాతీయ మార్కెట్ ఏర్పాటుకు సుగమమవుతుంది.

8. వినియోగదారులకు దీని వల్ల లాభం చేకూరుతుంది అది ఏమిటంటే పన్నుల భారం తగ్గి పోవడం వల్ల స్వదేశీ విదేశీ మార్కెట్లలో మన ఉత్పత్తులకు పోటీతత్వం సమకూరుతుంది.

9. GST పన్నుల విధానం ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దారితీస్తుందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి.

10. వాణిజ్య పరిణామాల పెరుగుదలకు మెరుగైన ప్రభుత్వాలకు ఆదాయం కూడా పెరుగుతుంది పారదర్శకంగా ఉండటం వలన ఈ పన్ను అమలు కూడా సులభంగా ఉంటుంది

## GST ఇబ్బందులు:

(1) ఇదివరకు 1.50 కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలు మాత్రమే ఎక్సైజ్ డ్యూటి పరిధిలో ఉన్నాయి. కాని GST అమలుతో దీనిని 20 లక్షలకు కుదించడం వల్ల చిన్న పరిశ్రమలు, వ్యాపార సంస్థలు పన్ను పరిధిలోకి వస్తాయి

(2) GST మొత్తం ఆన్ లైన్ లో నిర్వహించవలసి ఉంటుంది. చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు వీటిని నిర్వహించడం వ్యయ ప్రయాసాలతో కూడుకున్నది. అంతేకాకుండా దీని మీద అవగాహన లేకపోయినట్లైతే అనేక రకాల పొరపాట్లు జరిగే అవకాశం ఉంది. దీనిని సరిచేయడం చాలా కష్టతరమవుతుంది,

(3) రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులపై నియంత్రణ కోల్పోతాయి. రాష్ట్ర పరిధిలోని పన్ను రేట్లను మార్చుకునే అవకాశం, అధికారం వీటికి ఉండదు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కల్పిస్తుంది.

## పరికల్పన (HYPOTHESIS)

GST వలన సగటు మధ్య తరగతి వినియోగదారులు ఉపయోగించే నిత్యావసర సరుకులపై ప్రభావం ఉంటుంది

## పరిశోధనా లక్ష్యాలు (OBJECTIVES)

**1.**వినియోగదారులపై ఎలాంటి ప్రభావం ఉంటుంది, పరిశీలించడం.

2. అమ్మకందారులపై ఎలాంటి ప్రభావం ఉంటుంది, పరిశీలించడం.

3. ప్రభుత్వ ఆదాయంపై ఏర్పడే దీర్ఘకాలిక స్వల్పకాలిక ప్రభావాలు పరిశీలించడం.

4. సలహాలు, సూచనలు చేయడం.

## పరిశోధనా పద్ధతి (RESEARCH METHODOLOGY)

దీనిలో ఎక్కువ ప్రాథమిక దత్తాంశము పైన ఎక్కువగా ఆధారపడి విశ్లేషణ చేయడము జరిగింది. దీనిలో భాగంగా ఇంటర్వ్యూ పద్ధతిని ఎంచుకోవడము జరిగింది.

## దత్తాంశ సేకరణ (SOURCE OF DATA)


(1) జడ్చర్ల పట్టణములో వివిధ కిరాణ దుకాణాల వద్ద, వివిధ దుకాణ సముదాయాలలో కొనుగోలు చేస్తున్న వినియోగదారులను, అమ్మకందారులను ప్రశ్నించడము

( 2 ) వార్తా పత్రికలు

( 3 ) ప్రభుత్వ నివేదికలు

**GST పై వినియోగదారుల అభిప్రాయాలు**

| పరిశీలించిన వినియోగదారుల సంఖ్య | **GST పై వినియోగదారుల అభిప్రాయాలు** | | |
|---|---|---|---|
| | అనుకూలం | వ్యతిరేకత | తటస్థం |
| 50 | 25 | 12 | 13 |



## విశ్లేషణ

అభిప్రాయ సేకరణలో ర్యాండమ్ గా తీసుకొన్న 50 మందిలో 25 మంది అనుకూలంగాను, 12 మంది వ్యతిరేకంగానూ, మిగిలిన 13 మంది తటస్థ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ విశ్లేషణలో వినియోగదారుల అభిప్రాయం ప్రకారం నిత్యవసర వస్తువులపై అనుకూల అభిప్రాయం తెలియజేశారు.

## ముగింపు

ఈ మా విశ్లేషణ ప్రకారం నిత్యవసర వస్తువులలో పెట్రోలు మరియు డీజిల్ అయిన ఇంధన వనరులను కూడా GSTపరిధిలోకి చేర్చినట్లైతే, నిత్యవసర ధరలు మరియు రవాణా సౌకర్యాలు ఇతర వస్తువుల ధరలు తగ్గి వినియోగదారులకు ఉపయోగకరంగా ఉండటమే కాకుండా ఆర్థిక వ్యవస్థ కూడా త్వరగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుంది. దానితో పాటు ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుంది.

QUESTIONNAIRE

1. వినియోగదారుని పేరు: .....................................

2. వయస్సు: ...............................

3. నెలసరి ఆదాయం సుమారుగా: ..................................................

4. ఒక నెలలో కొనుగోలు చేసే నిత్యావసర వస్తువులు రూ॥లలో: .................................................

5. జి.ఎస్.టి.కి ముందు జి.ఎస్.టి.తరువాత వ్యత్యాసం: ........................................................

6. GSTస్లాబ్ లో ఇటీవల వచ్చిన మార్పు గురించి అభిప్రాయం: ........................................................




vodafone
SuperNet 4G
UPGRADE TO
AIRTEL 4G
Nehru Chawrasta Bus Stop, Badepalle, Telangana 509301, India
Badepalle
Telangana
India
2021-12-08(Wed) 03:38(PM)
28°C
82°F
Google


మ్యాక్స్ కేర్ మెడికల్ & జనరల్ స్టోర్
MAX CARE MEDICAL & GENERAL STORE
CHEMIST & DRUGGIST
2021-12-08(Wed) 03:35(PM)


Q47W+37X, Jadcherla, Telangana 509301, India
Jadcherla
Telangana
India
2021-12-08(Wed) 03:29(PM)
28°C
82°F
Google
Agur Prime Hospital
Jithedar Ji
Court



